కాంగ్రెస్ అంటే అమ్మకం..
కేసీఆర్ అంటే నమ్మకం

- ఉద్యమకారులను చట్టసభలకు పంపిన ఘనత కేసీఆర్‌దే
- జేబుదొంగల పార్టీగా మారిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ నాయకుడు కోటూరి మానవతారాయ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మానవతారాయ్

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 18 : కేసీఆర్ అంటే నమ్మకం అని అందుకే రాష్ట్ర ప్రజలు రెండుసార్లు అధికారమిచ్చారని, సీట్లు అమ్ముకొని సొమ్ము చేసుకోవడమే కాంగ్రెస్ పార్టీ నైజంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటూరి మానవతారాయ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రతి మనిషిని కడుపులో పెట్టుకొని చూసుకుంటుంటే కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీభవన్‌కు వస్తే ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జేబులు చూసి డబ్బులు దోచుకునే జేబుదొంగల పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఉద్యమకారులైన బాల్క సుమన్, గాదరి కిశోర్‌కుమార్‌ను ఎమ్మెల్యేలుగా, అనేకమంది ఉద్యమకారులకు ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా నియమించి కేసీఆర్ సముచిత స్థానం కల్పించారన్నారు. కానీ కాంగ్రెస్‌లో కష్టపడిన నాయకులను అణగదొక్కి సీట్లను కోట్ల రూపాయలకు రేవంత్‌రెడ్డి, రేణుకాచౌదరి, మల్లు భట్టివిక్రమార్క అమ్ముకుంటున్నారని విమర్శించారు. రేణుకాచౌదరి ఫైరవీలకు బ్రాండ్‌గా మారిందన్నారు. రేవంత్‌రెడ్డి వల్ల త్వరలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాబోతుందని జోస్యం చెప్పారు. కేసీఆర్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు బండి రాజుగౌడ్, మోరె భాస్కర్‌రావు, మహ్మద్ హుస్సేన్, కలకోటి ఐలయ్య, మల్లెల ఉషారాణి, యూసుఫ్, మధు పాల్గొన్నారు.

నేడు కేటీఆర్ రోడ్ షో
జయప్రదం చేయాలని బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలో రోడ్‌షోలో పాల్గొననున్నారు. ఈ మేరకు పర్యటన ఖరారు చేశారు. ఆదివారం ఉదయం 11గంటలకు భద్రాచలం రామయ్యను దర్శించుకుని రోడ్‌షోలో పాల్గొంటారు. తర్వాత ఒంటిగంటకు ఇల్లెందు, 2:30 గంటలకు కొత్తగూడెం, 4గంటలకు అశ్వారావుపేట మండల కేంద్రాల్లో రోడ్ షోలో పాల్గొంటారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ అధ్యక్షులు పాల్గొంటారు. రోడ్ షోను విజయవంతం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ, భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకటరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తోపాటు ఎన్నికల ఇన్‌చార్జిలు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధులు, ఎంపీ నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి రోడ్‌షోలో పాల్గొననున్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

విద్యార్థులతో మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి

జూలూరుపాడు/ కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 18 : మండలంలోని కాకర్ల, జూలూరుపాడు, గుండెపుడి గ్రామాల్లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలను రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సున్నం శ్రీనివాసాచారి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి పరిశీలించారు. శనివారం జరిగిన పేరంట్స్ మీటింగుల సందర్భంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి మెరుగైన విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సతీశ్, నాగరాజు, ఐఈడీ కోఆర్డినేటర్ సైదులు, మండల విద్యాశాఖాధికారి గుగులోత్ వెంకట్, ఉపాధ్యాయులు ఉన్నారు. పాల్వంచలోని గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డీఈవో మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యాశాఖ కో ఆర్డినేటర్ ఏ.నాగరాజశేఖర్, సైదులు, సతీశ్ కుమార్, ఎంఈవో శ్రీరాంమూర్తి, కాంప్లెక్స్ హెచ్ఎం పద్మలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పాదూరి సంబిప్ రెడ్డి, వయస్సు :** 37సం॥లు, తండ్రి : నరసింహారెడ్డి, **నివాసం :** ఇ.నెం. 2-13, మొండికుంట గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం మరియు బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, నెల్లిపాక శివారు మొండికుంట పంచాయితీ రికార్డులలో నాపేరున నమోదు కాబడిన ఇంటి నెంబరు 2-13, లో గల ఖాళీ స్థల విస్తీర్ణము : 351.00 చ॥గ॥ **డాక్యుమెంట్ నెంబర్ : 125/2023**,అందులో నిర్మించిన RCC Building విస్తీర్ణము : 969.00 చ॥అ॥, ACC L & B 36 చ॥అ॥ లు గల దానికి సరిహద్దులు : **తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : పాదూరి నరసింహారెడ్డి గారి స్థలము, **దక్షిణము** : కుందూరి వెంకటరెడ్డి గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

బొట్టు పెట్టి ఓట్లు అడుగుతున్న కౌన్సిలర్లు

ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ పద్మ

బొట్టుపెట్టి ఓటు అడుగుతున్న కౌన్సిలర్ రాజకుమారి

మేదరబస్తీలో చైర్‌పర్సన్ సీతాలక్ష్మి కౌన్సిలర్ నర్సింహారావు ప్రచారం

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ సహకారంతో కొత్తగూడెం నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం 'గడప గడపకు వనమా' కార్యక్రమాన్ని వివిధ వార్డుల్లో కౌన్సిలర్లు నిర్వహించి, కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో రామవరంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు మెరె రూప, కొత్తగూడెం పట్టణంలోని వార్డుల్లో గుమ్మడెల్లి కళ్యాణి, బాలిశెట్టి సత్యభామ, సాహేరాబేగం, కూరపాటి విజయలక్ష్మి, వనచర్ల విమల, అష్జలున్నీషా బేగం, అజ్మీరా సుజాత, మాదా సత్యవతి, మాచర్ల రాజకుమారి, కౌడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, రుక్మాంగధర్ బండారి, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాసరెడ్డి, బోయిన విజయ్‌కుమార్, పాలోజు సత్యనారాయణచారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఎ రజాక్, మహ్మద్ యూసుఫ్, సుందర్‌రాజు, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, గుమ్మడెల్లి దుర్గ, మాదా శ్రీరాములు, పిల్లి కుమార్, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వనమా గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 18 : బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ సీనియర్ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోపై పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో రమ, రజిని, రాధిక, శైలజ, శ్రీలత, మేఘన, సుభద్ర, సీతమ్మ, సరోజిని, రాణి, ఉమ, జ్యోతి, లక్ష్మి, దేవి, పావని, నళిని, నాగమణి, విజయ, అహ్మద్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, కొండల్‌రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో..

పాల్వంచ, నవంబర్ 18 : పట్టణంలోని 5వ వార్డు గాంధీనగర్ 69వ బూత్ కమిటీ పెద్దలు కొత్తపల్లి సోమయ్య, కటుకూరి వెంకటేశ్వర్లు, నందిగామ జయరాజు ఆధ్వర్యంలో వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శేఖర్‌బాబు, రవికుమార్, సత్యం, దేవా రపవీణ్, కటుకూరి కోటి, కొత్తపల్లి శ్రీను, పెంబుల అయోధ్య, చింతలచెర్వు సుజాత, కృష్ణవేణి, స్పందన, బరపటి అరుణ, లక్ష్మి, కొత్తపల్లి దుర్గాప్రసాద్, నారపోగు స్వప్న పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న ఎండీ రజాక్

వనమాను భారీ మెజార్టీతో గెలిపించాలి

రామవరం, నవంబర్ 18 : బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఎస్అండ్‌పీసీ, ఆర్‌సీహెచ్‌పీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుపై ఓటు వేయాలని కార్మికులను కోరారు. కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గోపు కుమార్, హానోక్ రాజు, జనార్దన్, మైస రాజేశ్, త్రిపాటి, శంకర్ బాబు, ఉమేశ్, రాధాకృష్ణ, చిలక రజాయ్య, గౌస్, నట రాజ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం

పాల్వంచ రూరల్, నవంబర్ 18 : మండలంలోని నాగారంలో బీఆర్ఎస్ యువ నాయకుడు చందూనాయక్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూలీ పనులకు వెళ్లిన వారు సాయంత్రం సమయాల్లో ఇండ్లకు రావడంతో ఇంటింటికీ వెళ్లి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకే ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

HOUSE FOR SALE

★ **ఖమ్మం** శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.13లో 95 లక్షల ఇల్లు మరియు సూర్యానగర్ దరిపల్లి ఇంజనీరింగ్ కాలేజి దగ్గర, 25, 65 లక్షలలో ఇల్లు అమ్మకం కలవు. సంప్ర 8185821113
KMM

WANTED

jobs Apply Now!

★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. స్త్రీమంతుల ఇండ్లలో పద్మలకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+భోజనం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

CHANGE OF NAME

I, **ANAND PADAGADA**, S/o. Nagaswar Rao, M/o. Rangamani, R/o.H.NO. 2-3-96/7, Gold Complex, Gandhi Chowk, Khammam town, Khammam District, Telangana - 507003,TS. Changed my name from **ANAND PADAGADA** to **PEDAGAADA ANAND BABU**, S/o. **PEDAGAADA NAGESWAR RAO**, M/o.**PEDAGAADA RANGAMANI.** Hence forth, I shall be called as **PEDAGAADA ANAND BABU** for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616